క్లుప్తంగా

3నుంచి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



దోమకొండ: మండల కేంద్రంలో ఫిబ్రవరి 3నుంచి 9వరకు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠ ప్రతిష్ఠాపన ఉత్సవాలు నిర్వహించనున్నట్లు విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు తెలిపారు. మండలకేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఉత్సవాల్లో భాగంగా వీరబ్రహ్మేంద్ర స్వామి, విశ్వకర్మ, మహాగణపతి, శివలింగం, నందీశ్వర, సిద్దప్ప, ఆంజనేయ స్వామి, గాయత్రి, నవగ్రహాలు, పోలేరమ్మ, ధ్వజస్థంభ, శిఖర ప్రతిష్ఠ మహోత్సవము జరుగుతాయని వారు వివరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని వారు కోరారు.

కల్యాణ మండపానికి రూ.5లక్షల విరాళం



భిక్కనూరు: మండల కేంద్రంలో నిర్మిస్తున్న ముదిరాజ్ కల్యాణ మండపానికి ఆదివారం భిక్కనూరు మాజీ సర్పంచ్ తుఌక్కి వేణు రూ.5లక్షలు విరాళంగా అందజేశారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బండి రాములు, న్యాయవాదులు గజ్జెల భిక్షపతి, నంద రమేష్, విండో చైర్మన్ గంగళ్ల భూమయ్య, సంఘ ప్రతినిధులు బత్తుల లక్ష్మినర్సింలు, బోండ్ల రాంచంద్రం, పసుల చైతన్య, చిరంజీవి, గంగళ్ళ స్వామి, పున్న లక్ష్మినారాయణ, నీల అంజనేయులు, శేఖర్, బోండ్ల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతల పల్లెనిద్ర




నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): నాగిరెడ్డిపేటలో శనివారం రాత్రి కాంగ్రెస్ నాయకులు పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా గ్రామంలోని సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై వారు చర్చించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. నాయకులు లక్ష్మణ్, సాయాగౌడ్, విఠల్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ఫారూక్, ఇమామ్, నాగేష్, గులాంహుస్సేన్, మన్నె వెంకట్, బోయిని హన్మాండ్లు శ్రీనివాస్‌గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అపూర్వ సమ్మేళనం



నస్రుల్లాబాద్(బాన్సువాడ): మండలంలోని మిర్జాపూర్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1990–91 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఏళ్ల తర్వాత వారంతా కలుసుకోవడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఒకరినొకరు యోగాక్షేమాలు తెలుసుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి సందడి చేశారు.

'లక్ష డప్పులు–వెయ్యి గొంతులు' సభను జయప్రదం చేయాలి



భిక్కనూరు: హైదరాబాద్‌లో వచ్చే నెల 7న నిర్వహించనున్న 'లక్ష డప్పులు–వెయ్యి గొంతుల' మహా సభకు ప్రజలు భారీగా తరలిరావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, కార్యదర్శి శంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు నడిపోల్ల రామస్వామి కోరారు. భిక్కనూరులో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్సీల్లోని 59 కులాలకు సరైన న్యాయం దక్కాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ మహా సభకు ప్రతి ఒక్కరూ విచ్చేసి విజయవంతం చేయాలన్నారు. ఇందుకోసం ఈనెల 25న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగా కామారెడ్డి జిల్లాకేంద్రానికి వచ్చి సన్నహక సభలో పాల్గొంటారన్నారు. ఈ సన్నహక సభకు కూడా ప్రజలు తరలిరావాలని వారు కోరారు.

పనులు పూర్తయ్యేదెన్నడో?

- నిజాంసాగర్ పీహెచ్‌సీ పరిధిలో 4 సబ్‌సెంటర్లు కేటాయింపు
- భవనాల నిర్మాణాలకు రెండేళ్ల క్రితమే నిధులు మంజూరు
- ఇప్పటికీ పూర్తికాని పనులు



అచ్చంపేట ఆరోగ్య ఉప కేంద్రం భవనం స్థలంలో ఇప్పటికీ ప్రారంభం కాని పనులు



బంజపల్లిలో అర్ధంతరంగా నిలిచిన ఆరోగ్య ఉప కేంద్ర భవన నిర్మాణ పనులు

నిజాంసాగర్(జుక్కల్): నిజాంసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) పరిధిలో గత ప్రభుత్వం నాలుగు ఆరోగ్య ఉప కేంద్రాలను కేటాయించింది. ఇందులో భాగంగా అచ్చంపేట, బంజపల్లి, నర్వ, సింగితం గ్రామ పంచాయతీల్లో ఉప కేంద్రాల భవనాల నిర్మాణాల కోసం నిధులను మంజూరు చేసినా ఇప్పటికీ పనులు పూర్తికాకపోవడంతో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

నిజాంసాగర్ ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాల్లో ఆరోగ్య ఉప కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణానికి అప్పటి ప్రభుత్వం 2021–22 సంవత్సరంలో రూ. 2కోట్ల చొప్పున నిధులు మంజూరు చేసింది. ఆయా గ్రామ పంచాయతీల్లో ఆరోగ్య ఉప కేంద్రాల భవనాల నిర్మాణానికి గ్రామ పంచాయతీ వారు స్థలాలను కేటాయించారు. దీంతో అప్పుడే భూమిపూజలు, శిలాఫలకాలను ఆవిష్కరించారు. అచ్చంపేటలో ఆరోగ్య ఉప కేంద్రానికి అప్పటి ఎమ్మెల్యే హన్మంత్‌సింధే భూమిపూజ చేసి, శిలాఫలకం ఆవిష్కరించారు. కానీ పనులు మాత్రం ఇప్పటికీ పూర్తికాలేదు. అంతేకాకుండా ఆరోగ్య ఉప కేంద్రం కోసం అక్కడ ప్రభుత్వ భవనాలను కూల్చివేసి నేలమట్టం చేశారు. భవనాలు కూల్చినా ఆరోగ్య ఉప కేంద్రం భవనం జాడ కరువైందని గ్రామస్తులు వాపోతున్నారు. అంతేకాకుండా బంజపల్లి, నర్వ, సింగితం గ్రామ పంచాయతీల్లో ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణాలు స్లాబ్ వేసి అర్ధంతరంగా వదిలేశారు. ఆయా గ్రామాల్లో ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణంపై వైద్యఆరోగ్యశాఖ అధికారులు దృష్టిసారించకపోవడంతో పనులను కాంట్రాక్టర్లు గాలికొదిలేశారు. ఆరోగ్య ఉప కేంద్రాలకు సొంత భవనాలు లేకపోవడంతో వైద్యసేవలకు వచ్చే రోగులతో పాటు వైద్య సిబ్బంది ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణం చేపట్టి రోగులకు మెరుగైన వైద్యం అందేలా పాలకులు దృష్టి సారించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. అధికారులు ఇకనైనా స్పందించి ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణ పనులపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పకడ్బందీగా కొనసాగుతున్న సర్వేలు



బీబీపేటలో సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో పూర్ణచంద్రోదయకుమార్



బస్వాయిపల్లిలో..



కొక్కొండలో..

బీబీపేట: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించిన సర్వే పకడ్బందీగా కొనసాగుతుందని ఎంపీడీవో పూర్ణచంద్రోదయకుమార్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం జరుగుతున్న సర్వేను ఆయన పరిశీలించారు. కార్యదర్శి రమేష్, కారోబార్ సిద్దరాములు ఉన్నారు.

లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని ఆయా గ్రామాల్లో రైతు భరోసా సర్వేను ఆదివారం వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు సర్వే నిర్వహించారు. సర్వేలో పంటల సాగుకు యోగ్యం కాని భూముల వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ఏవో అనిల్‌కుమార్, మండల వ్యవసాయ విస్తీర్ణాధికారులు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

నస్రుల్లాబాద్: మండలంలో వివిధ ప్రభుత్వ పథకాల కోసం అర్హులను ఎంపిక చేయడానికి అధికారులు సర్వే కొనసాగిస్తున్నారు. ఇన్‌చార్జి ఏఈవో ప్రియాంక, రెవెన్యూ సిబ్బంది అలీమ్, జాకీర్ ఉన్నారు.

రేపటి నుంచి గ్రామ సభలు..

బిచ్కుంద(జుక్కల్): గ్రామాల్లో కొత్త రేషన్ కార్డులపై సర్వే కొనసాగుతుందని, ఈ నెల 21, 22, 23 తేదీలలో గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నామని ఎంపీడీవో గోపాల్ ఆదివారం తెలిపారు.

ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని 31 గ్రామాలలో రేషన్ కార్డులకు సంబంధించి సర్వే కొనసాగుతున్నట్లు ఎంపీడీవో ప్రకాష్ తెలిపారు. సర్వే సోమవారం వరకు నిర్వహిస్తామని, గ్రామాల వారీగా ఈనెల 24 వరకు గ్రామ సభలు నిర్వహించిన అనంతరం 26 నుంచి రేషన్ కార్డులను అందించనున్నట్లు ఆయన తెలిపారు.

దరఖాస్తుల స్వీకరణ..

బాన్సువాడ: బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని ఆయా వార్డుల్లో ఈ నెల 21 నుంచి 24వరకు కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులను స్వీకరించనున్నట్లు మున్సిపల చైర్మన్ జంగం గంగాధర్, ఇన్‌చార్జి కమిషనర్ శ్రీహరి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. రేషన్ కార్డులు లేని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

ఆరు గ్యారంటీల అమలు కోసం పోరాటం చేస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న గంప శశాంక్

కామారెడ్డి రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేసే వరకు పోరాటం చేస్తామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గంప శశాంక్ అన్నారు. మండలంలోని క్యాసంపల్లి గ్రామంలో ఆదివారం మండల పార్టీ యువజన విభాగం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన 6గ్యారంటీల అమలు కోసం పార్టీ అధినేత కేసీఆర్, జిల్లా నాయకుడు గంప గోవర్ధన్ నాయకత్వంలో పోరాటం చేస్తామన్నారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ యువజన విభాగం కృషి చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో యువజన విభాగం బలోపేతం కోసం పనిచేయాలని సూచించారు. నాయకులు చెలిమెల భానుప్రసాద్, అనిల్‌రెడ్డి, లష్కర్ నాయక్, ప్రభాకర్ రెడ్డి, పరశురామ్‌గౌడ్, ప్రభాకర్ గౌడ్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండలంలోని కామారెడ్డి–ఎల్లారెడ్డి ప్రధాన రహదారిపై ఆదివారం పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని, ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిని జరిమానాలు విధించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న చలాన్‌లను ఆన్‌లైన్‌లో కట్టేలా చర్యలు తీసుకున్నారు. ఏఎస్సై సంజీవులు, సిబ్బంది, హోంగార్డులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

పెద్దకొడప్‌గల్(జుక్కల్): రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతిఒకరూ నిబంధనలు పాటించాలని ఏఎస్సై రాములు పేర్కొన్నారు. మండలంలోని అంజని చౌరస్తా హైవేపై అదివారం ఆయన రోడ్డు భద్రత వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్సై మాట్లాడుతూ.. రోడ్డు భద్రత నిబంధనలపై ప్రతి ఒక్కరికి అవగాహన పెంపొందించడం కోసమే ప్రతి సంవత్సరం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నామనారు. హైవే సిబ్బంది సౌరప్రతాప్, పోలీస్ సిబ్బంది వెంకటేష్, అంజి, రవి తదితరులు పాల్గొన్నారు.



రేపు చలో కలెక్టరేట్



బాన్సువాడ: ఈ నెల 21న ఆశ వర్కర్ల చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు రవీందర్ అన్నారు. బాన్సువాడలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 21న 10 కిలోమీటర్ల పాదయాత్ర చేసి కలెక్టరేట్‌కు చేరుకుంటామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. ఆశ వర్కర్లు లావణ్య, రజిత, పద్మ, వరలక్ష్మి, సక్కుబాయి తదితరులు ఉన్నారు.

మేరు కులస్తులను బీసీ ఏలోకి మార్చాలి



పిట్లం(జుక్కల్): మేరు కులస్తులను బీసీ డీ నుంచి ఏలోకి మార్చాలని సంఘ ప్రతినిధులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఆర్య సమాజ్ మందిరంలో శుక్రవారం మేరు సంఘం జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని మండలాల్లోను సమావేశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మేరు కులస్తులను బీసీడీ నుంచి బీసీ ఏలోకి మార్చాలని, అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలని డిమాండ్ చేశారు. సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



భిక్కనూరు: మండలంలోని యశ్వంత్ అనే యువకుడు ఇటీవల మృతిచెందాడు. బాధిత కుటుంబానికి ఆదివారం మృతుడి స్నేహితులు 'యూత్ ఫర్ యూనిటీ' ఆధ్వర్యంలో రూ.31వేల 200 అందజేశారు.

బాన్సువాడ రూరల్: మండలంలోని బోర్లం గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు, జర్నలిస్టు సదా పవన్(35) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని ఆదివారం ఏఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అయ్యాల సంతోష్ పరామర్శించి, రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. రవి, రాజారాం, పర్వయ్య, గోవర్ధన్, శ్రీనివాస్, అఫ్రోజ్, షాదుల్, సాయిలు ఉన్నారు.

సమాచారం..

నేడు తాడ్వాయిలో ప్రజావాణి

తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యాక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ రహీమొద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కార్యక్రమం కొనసాగుతుందని, అన్ని శాఖల అధికారులు హాజరవుతారన్నారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి పరిష్కారం అయ్యేలా చూస్తామన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

22న దివ్యాంగుల సహాయ ఉపకరణాల శిబిరం

ఎల్లారెడ్డి: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఈనెల 22న దివ్యాంగుల సహాయ ఉపకరణాల పంపిణీకి సంబందించి శిబిరం నిర్వహించనున్నట్లు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. శారీరక వికలాంగులు, చెవిటి వారికి సహాయ ఉపకరణాలను అందించుటకు శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. దివ్యాంగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు.

బిచ్కుందలో..

బిచ్కుంద(జుక్కల్): మండలకేంద్రంలోని రైతు వేదికలో ఈ నెల 23న జుక్కల్ నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాల వికలాంగులకు సహాయ ఉపకరణాలు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులకు బ్యాటరీతో నడిచే ట్రైసైకిల్, మూడు చక్రాల రిక్షా, వీల్ చేర్ ఇవ్వబడుతుందని తెలిపారు. అలాగే వారి అవసరాన్ని బట్టి వీల్‌చేర్, కృత్రిమ అవయవాలు, ఇతర పరికరాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

బాన్సువాడ రూరల్: ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశాల కోసం ఫిబ్రవరి 1వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కొయ్యగుట్ట సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీబాయి ఒక ప్రకటనలో కోరారు. ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు సంబంధిత సర్టిఫికెట్లతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వారికి ఫిబ్రవరి 23న అర్హత పరీక్ష నిర్వహిస్తామన్నారు. మెరిట్, రిజర్వేషన్ల ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేస్తామన్నారు. అసక్తి, అర్హత గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి



ప్రమాణస్వీకారం చేస్తున్న ఆర్యవైశ్య సంఘు సభ్యులు

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): ఆర్యవైశ్యులు ఆర్థికంగా ఎదగాలని ఆర్యవైశ్యసంఘం జిల్లా అధ్యక్షుడు కంచర్ల బాల్‌కిషన్ అన్నారు. మండలకేంద్రంలోని ఆర్యవైశ్యసంఘ భవనంలో ఆదివారం మండల నూతన కమిటీ సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్యవైశ్యులు రాజకీయంతో పాటు ఇతర అన్నిరంగాల్లోనూ రాణించాలన్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. నాయకులు రాజేశ్వర్ గుప్తా, ముత్యం సుదర్శన్, రాజులు, సుధాకర్, విజయ, కావ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం..

నాగిరెడ్డిపేట మండల అధ్యక్షుడిగా గంగ సతీష్ కుమార్, ఉపాధ్యక్షులుగా శివకుమార్, సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా దిగంబర్, కోశాధికారిగా బాలనాగయ్య, సలహాదారులుగా కృష్ణమూర్తి, విఠల్, వెంకటేశం, మాణిక్ చౌదరి, కార్యవర్గ సభ్యులుగా దత్తయ్య, శ్రీహరి, పుండరీకం, శ్రీకాంత్, నరేష్, రమేష్ ఎన్నికయ్యారు. మండల మహిళా అధ్యక్షురాలిగా భూపతి కవిత, ప్రధాన కార్యదర్శిగా కొల్లూరి మంజుల, కోశాధికారిగా నవనీత ఎన్నికయ్యారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



మాట్లాడుతున్న కిరాణా వర్తక సంఘం ప్రతినిధులు

రాజంపేట: రాజంపేట కిరాణా వర్తక సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం కార్యదర్శి బచ్చు శ్రీనివాస్ గుప్తా గురువారం తెలిపారు. అధ్యక్షుడిగా ములుగు చంద్రమౌళి గుప్తా, ఉపాధ్యక్షుడిగా మొగిలిపల్లి రాజు, కార్యదర్శిగా బచ్చు శ్రీనివాస్ గుప్తా, కోశాధికారిగా ముత్యపు వెంకట రాజేశ్వర్‌గుప్తా, కార్యవర్గం సభ్యులుగా వలిపిశెట్టి ప్రవీణ్, బంధం పద్మారావు, బంధం అనిల్, నాయిని శ్రీనివాస్, బంధం నర్సింలు, కటకం రాజు, తొడెంగల నర్సింలు, ఆముద సంకీత్, నరేందర్ ఎన్నికయ్యారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తాం



విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న కాసుల బాల్‌రాజు

బాన్సువాడ రూరల్: గ్రామీణ క్రీడాకారులకు తన ప్రోత్సాహం ఎల్లప్పుడు ఉంటుందని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. మండలంలోని సంతోష్‌నగర్‌లో ఆదివారం కొత్తాబాది ప్రీమియర్ లీగ్(కేపీఎల్) టోర్నమెంట్ బహుమతి ప్రదానోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్రాంతి సెలవుల్లో స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో చక్కటి క్రీడాపోటీలు నిర్వహించిన ఆర్గనైజర్స్‌ను అభినందించారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు. అనంతరం విజేతగా నిలిచిన కొత్తాబాది జట్టుకు రూ.25వేల చెక్కు, ట్రోఫీ అలాగే రన్నరప్‌గా నిలిచిన మహేష్ జట్టుకు రూ.15,555 చెక్కుతో పాటు ట్రోఫీ అందించారు. నాయకులు ఎజాస్, మధుసూదన్‌రెడ్డి, అసద్‌బిన్ మోసీన్, షాహాబ్, అనిత్, ఉస్మాన్, ఆర్గనైజర్స్ షాదుల్లా, నాని, నాగిరెడ్డి, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

త్రిలింగేశ్వరాలయంలో మెదక్ జడ్జి పూజలు



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మండలంలోని తాండూర్ శివారులో గల త్రిలింగేశ్వరాలయానికి ఆదివారం మెదక్ సీనియర్ సివిల్ జడ్జి జితేంద్ర కుటుంబసమేతంగా విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన ఆలయచరిత్ర గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఆలయకమిటీ సభ్యులు జడ్జిని సత్కరించారు. ఆలయకమిటీ చైర్మన్ కొమ్మ దత్తు, పూజారి మల్లిఖార్జునఅప్ప, సభ్యులు సంజీవులు, న్యాయవాది రవి పాల్గొన్నారు.

ఘనంగా గ్రామ దేవతల పండుగ

పిట్లం(జుక్కల్): మండలంలోని కంభపూర్ గ్రామంలో ఆదివారం ఆరెల్లి మైసమ్మ, ఊడరమ్మ గ్రామ దేవతల పండుగను ఘనంగా నిర్వహించారు.



ఈసందర్భంగా గ్రామస్తులందరూ గ్రామ దేవతల ఆలయాల వద్దకు వెళ్లి, అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొక్కులను చెల్లించుకున్నారు. గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు



కామారెడ్డి రూరల్: దేవునిపల్లి శివాలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శశికాంత్‌శర్మ, శ్రీనివాస్‌రావుల ఆధ్వర్యంలో స్వామివారిని అలంకరించి ప్రత్యేక అర్చకులు, అభిషేకాలు చేశారు. అనంతరం శివ స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు.

సంక్షిప్తం

క్యాలెండర్ల ఆవిష్కరణ



ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి బగలాముఖీ పీఠానికి సంబంధించిన క్యాలెండర్లను ఆదివారం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా ఆవిష్కరించారు. జ్యోతిష్య పండితులు క్రాంతిపటేల్, పీఠం సభ్యులు రేవంత్, సతీష్, శివరాజు తదితరులున్నారు.

మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

నస్రుల్లాబాద్(బాన్సువాడ): మండలంలోని మైలారం గ్రామంలో గల కొచ్చెరి మైసమ్మ ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొబ్బరి కాయలు కొట్టి, నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

పిట్లంలో వైద్య శిబిరం



పిట్లం(జుక్కల్): మండల కేంద్రంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించారు. పలువురుకి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. వైద్యురాలు రష్మిత, క్లబ్ కార్యదర్శి వేణుగోపాల్, కార్యదర్శి బాలు, ఆసుపత్రి డైరెక్టర్లు సుభాకర్, దయానంద్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని మెంగారం గ్రామంలో ఓ బాధిత కుటుంబానికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆదివారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. బాలాగౌడ్, అన్నం సాయిలు, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ రాములు, రమేశ్, రాములు, శ్రీను, గణేష్, బాలరాజు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం



పిట్లం(జుక్కల్): మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం భవనంలో ఆదివారం విభూషిత్ జగద్గురు రామానంద చార్య, స్వామి నరేంద్రచార్య జీ మహారాజ్ దక్షిణ పీఠం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పలువురు యువకులు రక్తదానం చేశారు. కాంగ్రెస్ నాయకుడు ఇమ్రోజ్, సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.